కార్యకర్తలను ఆకర్షిస్తున్న సంక్షేమ పథకాలు

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర పార్టీ కార్యకర్తలను, నాయకులను ఆకర్షిస్తున్నాయని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కదుల నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు నర్సారెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలను ఇతర పార్టీల నాయకులను ఆకర్షిస్తున్నాయని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల నాటికి గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నా యాదవ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- మాజీ సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి

నవతెలంగాణ-కోహెడ



షరతులు లేకుండా రైతుల రెండు లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని మాజీ సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి అన్నారు. మంగళవారం మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండిచేయి చూపించే పరిస్థితి నెలకొందన్నారు. రుణమాఫీ నిబంధనలు చూస్తే అర్హులకు అందకపోవచ్చుననే ఆందోళన కలిగిస్తుందన్నారు. అన్ని పథకాలలో ఏదో ఒక షరతు పెడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు అందకుండా చేస్తున్నారన్నారు. రేషన్‌కార్డు ఉంటెనే రుణమాఫీ అనే పద్ధతిని విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి షరతులతో రైతులకు అన్యాయం చెస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

మద్యం మత్తు.. యువత చిత్తు

- విచ్చలవిడిగా బెల్టు షాపుల ఏర్పాటు
- బానిసలవుతున్న యువకులు
- చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు
- పొద్దంత చేసిన కష్టం.. రాత్రికి మద్యం దుకాణాల పాలు..



నవతెలంగాణ-మునిపల్లి

విచ్చలవిడిగా దొరకుతున్న మద్యం మత్తుతో యువత చిత్తు అయిపోతుంది. ఎక్కడిపడితే అక్కడ బెల్టు షాపులు ఏర్పాటు కావడంతో.. మారుమూల గ్రామాల్లోనూ మద్యం ఏరులై పారుతోంది. కిరాణా షాపులు, హోటళ్లలో సైతం మద్యాన్ని విక్రయిస్తుండడంతో.. పెద్ద వాళ్ల నుంచి యువత వరకు మద్యంలో మునిగి తేలుతున్నారు. పొద్దంత చేసిన కష్టాన్ని.. సాయంత్రానికి మద్యం దుకాణాలు పాలు చేస్తున్నారు. దాంతో చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి.

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉన్నది. గల్లీకో బెల్టు షాపు, కిరాణ, హోటళ్లలో మద్యాన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. దినసరి కూలీలు, ప్రైవేట్ పరిశ్రమల్లో పని చేసే వాళ్ళు మొదలుకొని యువత సైతం మద్యానికి బానిస అవుతున్నారు. పొద్దంతా కష్టపడి పని చేసి సంపాదించిన సొమ్ము మొత్తం బెల్ట్ షాపులకే చేరుతోంది. దాంతో కుటుంబంలో గొడవలు జరిగి.. కుటుంబం చిన్నాభిన్నమవుతున్నది. మద్యం మత్తులో జులాయిగా తిరుగుతూ కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో.. వారి భార్యలు పిల్లలను తీసుకుని పుట్టింటి పోతున్న దుస్థితి సర్వసాధారణమైంది. ఇలాంటి ఘటనలు ప్రతీ గ్రామంలో జరుగుతుండడం ఆందోళనకరం. అదేవిధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకే పెద్ద పెద్ద గొడవలు జరిగి మద్యం మత్తులో ఒకరికొకరు దాడులకు పాల్పడుతున్నారు. మరికొందరు మద్యం మత్తులో వాహనాలు నడిపి శారీరక వైకల్యం పొందిన మంచానికి పిరమితమైనవారు ఎందరో ఉన్నారు. ఓ పక్క మద్యానికి బానిసై ఆర్థిక పరిస్థితులు బాలేకపోవడంతో.. దానికితోడు ఇలాంటి ప్రమాదాలు జరిగితే ఆసుపత్రి ఖర్చులు వెరసి.. ఆ బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కల్తీ మద్యం బారిన పడి మరణించినప్పుడు స్థానికులు జోక్యం చేసుకొని ఎంతోకొంత బాధ్యులకు ముట్టజెప్పి పోలీసు కేసులు కాకుండా చూసుకుంటున్నారు. ఆ స్వల్ప ఊరట కుటుంబానికి ఎంత మేరకు ఉపయోగపడుతుందో స్థానికంగా సమస్యలు పరిష్కరించిన పెద్ద మనుషులకు తెలియాలని పలువురు విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు చోద్యం చూస్తున్నాయని పలు ఆరోపణలు ఉన్నాయి. మండలంలో కొన్ని గ్రామాల్లో కల్తీ మద్యం తాగి కూడా మరణించిన సంఘటనలు ఉన్నాయి. అవి ఊరి బయటకు రాకుండా లో లోపలే పరిష్కరించుకొని కాస్త ఊరట చెందినప్పటికీ.. కుటుంబ యజమానిని కోల్పోయిన స్థానాన్ని భర్తీ చేయలేకపోతున్నామని పలువురు బాధితులు వాపోతున్నారు. ఒకప్పుడు ఇంతలా మద్యం అందుబాటులో లేకపోవడంతో ఈ దుస్థితి ఉండేది కాదని.. కానీ నేడు గల్లీకో బెల్టు షాపు ఉండడంతో చాలా మంది బానిసలుగా మారుతున్నారన్నారు.

మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి అతిగా మద్యం తాగి ఇంటికి వెళ్లగా.. భార్య భోజనం తెచ్చేలోపు కూర్చున్న దగ్గరే ముందుకు పడి భార్య కండ్ల ఎదుట మరణించాడు. అదేవిధంగా ఒక గ్రామంలో స్థానిక బెల్ట్ షాపుల వద్ద కల్తీ మద్యం తాగిన ఒక యువకుడు లేచి ఇంటికి వెళ్లేందుకు సిద్ధమై తూలి కిందపడి అక్కడికక్కడే మరణించాడు. ఏరులై పారుతున్న మద్యం.. కుటుంబాల్లో ఎలాంటి విషాదం నెలకొల్పుతుందో తెల్సుకోవడానికి ఈ రెండు ఘటనలులో మచ్చుతునకలు. కాగా ఈ ఘటనలకు సంబంధించి అప్పట్లో పోలీసులు తాత్కాలికంగా కేసు నమోదు చేసినప్పటికీ.. వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యులు, వారి పిల్లలు అనాథలుగా మిగిలారు. ఇలాంటి సంఘటనలు మండలంలోని అనేక గ్రామంలో కోకొల్లలుగా ఉన్నాయి. రాత్రి 8 దాటింది అంటే చాలు గ్రామాల్లోకి వెళ్లే రోడ్ల పక్కన మద్యం తాగే వాళ్లే కనిపిస్తున్నారు. దాంతో రాత్రిపూట మహిళలను తీసుకొని ప్రయాణించాలంటే భయమేస్తుందని పలువురు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో గతంలో సంపూర్ణ మద్య నిషేధం పై గ్రామస్తు లంతా మూకుమ్మడిగా తీర్మానం చేసినప్పటికీ.. ప్రస్తుతం అది మళ్లీ యథాస్థితికి చేరింది. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీస్ యంత్రాంగం బెల్ట్ షాపుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని.. మద్యం నుంచి యువతను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

ఆటలతో పాటు చదువులో రాణించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రతి విద్యార్థి ఆటలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ ,సిద్దిపేట ఫుట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ 17 గర్ల్స్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సిద్దిపేట పట్టణంలో అన్ని క్రీడలను ఉత్తేజపరుస్తూ, అన్ని క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని, ఒకే దగ్గర అన్ని క్రీడలకు సంబంధించిన మైదానాలను ఏర్పాటు చేసుకోన్నామని అన్నారు. మీ తల్లిదండ్రులకు, మీ కోచ్‌లకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, సిద్దిపేట ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ నవాబ్, కౌన్సిలర్ మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు దరిపల్లి శ్రీనివాస్, కోచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో, కారు ఢీ.. మహిళ మృతి

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని శనిగరం గ్రామ సమీపంలోని శంకర్‌నగర్ హైవే మీదుగా హైద్రాబాద్ వైపు వెళ్తున్న ఆటోను వెనకవైపుగా వస్తున్న కారు ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న కొమ్మెర లక్ష్మి (64) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మెర లక్ష్మి తన తల్లి అనారోగ్యంతో ఉండగా ఆమె స్వగ్రామానికి వెళ్ళి తల్లి బాగోగులను చూసుకొని తిరిగి తన స్వంత గ్రామమైన రేగులపల్లి, బెజ్జంకి మండలానికి మంగళవారం వస్తున్న సమయంలో వెనకవైపు నుంచి వేగంగా వస్తున్న డ్రైవర్ పి.చంద్రమౌళి కారు అదుపుతప్పి ఆటోకు ఢీ కొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ గాయాలపాలవ్వగా, కొమ్మెర లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మి భర్త రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

ప్రకృతి పరిరక్షణ ర్యాలీ

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రకృతి పరిరక్షణ ర్యాలీని పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిని రక్షించాలని, అది మనల్ని రక్షిస్తుందని నినాదాలు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండి ప్రకృతి, పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని రక్షించడానికి మీతో పాటు, మీ ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా కృషి చేయడానికి మీరు చైతన్యం చేయాలని అన్నారు. మీరు చేస్తున్న ర్యాలీని చూస్తుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమ్య, డీన్ పరశురాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితులకు అందజేసిన ఎస్ఐ


నవతెలంగాణ-రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించామని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరు బాధితులకు మొబైల్ ఫోన్‌లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముబారక్ పూర్ గ్రామానికి చెందిన సట్ట రమేష్ గొడుగుపల్లికి వెళ్లే దారిలో మొబైల్ పోగొట్టుకున్నాడు. అలాగే శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన జక్కుల రాధిక ప్రజ్ఞాపూర్‌లో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. ఇద్దరు బాధితులు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా వారి వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తుల నుంచి ఫోన్‌లు స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న ఇద్దరు వ్యక్తులకు ఫోన్‌లు అందజశామన్నారు. పోలీసుల సేవల పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొనిపోయిన, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ట్రేడ్ ఎక్సపో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దూరు



సిద్దిపేట జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ, 27వ, 28వ తేదీలలో కేబీఆర్ కాన్వేన్షన్ హైదరాబాద్‌లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్సపోను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్ మంగళవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్సపో కార్యక్రమానికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్స్ హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గొట్టే పర్తి పరమేశ్వర్, కొరుగింజ శేఖర్, మద్దూరు మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉ పాధ్యక్షుడు దాసు మహేందర్, కార్యవర్గ సభ్యులు కొలుపుల రాము, పాల్గొన్నారు.

కాకతీయలో కల్చరల్ ఫెస్ట్

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయ డానికి, కాకతీయ కల్చరల్ ఫెస్ట్ అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్టు ట్రాస్మ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి తెలిపారు. సంస్కృతి, సంప్రదాయం, మానవతా విలువలు అనే అంశాలకు సంబంధించి విద్యార్థులతో వివిధ రకాల వస్తువులను, మనం నిత్యజీవితంలో వాడాల్సిన ఆహార పదార్థాలను తయారు చేయించి, ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను ఉత్తేజితలను చేస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా, విద్యార్థులకు చదువు నేర్పించడం ఎంతో ఆవశ్యకమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంతో విద్యార్థులను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

ధరణి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-మునిపల్లి



మునిపల్లి మండలంలో పెండింగ్ ఉన్న ధరణి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలకు పైగా ధరణి భూ సమస్యలు ఉన్నాయని.. వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అత్యధికంగా సన్న చిన్నకారు రైతులే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం మారినా, స్పెషల్ డ్రైవ్ పెట్టినా ధరణిలో రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చర్యలు తీసుకొని ధరణి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొంతమంది రైతులది పోతి మార్పిడి కూడా కావటం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఆదాయం పై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి.. మండల పరిధిలోని అన్ని రకాల భూ సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్ శ్రీనివాస్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలో జవాబుదారీతనం అవశ్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు



పరిశోధనలో జవాబుదారీతనం ఆవశ్యమని, పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని, ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని బాబా అణు పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త, ముంబైబి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కె.ఇందిరా ప్రియదర్శిని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతిక శాస్త్రం అభివృద్ధికి ప్రాథమిక పరిశోధన: రసాయన / జీవ శాస్త్రాల సమన్వయంలో సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. రసాయన, జీవ శాస్త్ర రంగాల్లో ప్రాథమిక పరిశోధన, సాంకేతిక అభివృద్ధిపై ఆమె విలువైన అంతర దృష్టిలను అందించడంతో పాటు కర్క్యుమిన్, సెలినియంలపై తన పరిశోధనా ఫలితాలను సదస్యులతో పంచుకున్నారు. పరిశోధ కులు సృజనాత్మకంగా యోచించాలని, ప్రాజెక్టులను ఇతరుల సహకారంతో చేపట్టాలని, వినూత్న ఆలోచనలను ప్రత్యక్ష ఉత్పత్తులుగా మార్చి, మేధో హక్కులను పొందడం లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ప్రశ్నలను అడగమని ప్రోత్సహిస్తూ, వాటికి వివరణాత్మక జవాబులిచ్చారు. తొలుత, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం అతిథిని సదస్యులకు పరిచయం చేసి, ఇతర సహోద్యోగులతో కలిసి సత్కరించారు. తరువాతి తరం పరిశోధకులను వినూత్నంగా ఆలోచించేలా, పనిలో శ్రేష్ఠత కోసం ప్రయత్నించేలా ప్రేరేపించేలా సాగిన ఈ ఆతిథ్య ఉపన్యాసంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించే డీఎస్సీ-2024 పరీక్షకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 జులైలో మొదటి డీఎస్సీ నిర్వహించారని, తర్వాత ఏడేళ్లకు నిర్వహిస్తున్న రెండో పరీక్ష ఇది అని అన్నారు. జులై 18వ తేదీ నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించే ఈ పరీక్షకు 5200 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. వీరి కోసం రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నాలలో ఒకటి, వెరిటాస్, వెర్టస్ ఇంజనీరింగ్ సర్వీసెస్, కరీంనగర్ రోడ్డులో మరొకటి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మొదటిసారిగా కంప్యూటర్ ఆధారిత ఆన్లైన్ విధానంలో పరీక్షలు జరగనున్నాయని, మొదటి విడత ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు, రెండో విడత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. తాను పర్యవేక్షణ అధికారిగా వ్యవహరించనున్నట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పరిశీలకులుగా ఏసీజీఈపీ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు డి. విట్టల్ నాయక్, సీహెచ్ శ్రీనివాస్, ఈ.రవి లను నియమించినట్టు తెలిపారు. డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు రెండు గంటల ముందే కేంద్రాలకు చేరుకోవాలని, నిర్ణీత సమయానికి గంటన్నర ముందు నుంచే లోపలికి అనుమతిస్తారని, పది నిమిషాల ముందు గేట్లు మూసివేస్తారని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ ఒరిజినల్, ప్రభుత్వ గుర్తింపు కార్డు, బాల్ పాయింట్ పెన్ను వెంట తెచ్చుకోవాలని, గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, నిబంధనలో పేర్కొన్నవి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని తెలిపారు.

లాఠీఛార్జీకి నిరసనగా మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి

- బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మహేష్

నవతెలంగాణ-సిద్దిపేట



హైదరాబాద్ లోని నిరుద్యోగులపై జరిగిన లాఠీ చార్జ్‌కి నిరసన తెలుపుతూ, సిద్దిపేట కేంద్రంలోని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కళాశాలలు బంద్‌కి పిలుపునివ్వటం, మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించినట్టు బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్‌లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ గ్రూపు 2, 3 పోస్టులు పెంచాలని, డీఎస్సీ వాయిదా వేయాలని చిక్కడపల్లి లైబ్రరీ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులపై లాఠీ చార్జీ చేసి, పోలీస్ స్టేషన్‌లో వేయడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మాట నిల్పుకోవాలని, లేని పక్షంలో విద్యార్థి, నిరుద్యోగ ఉద్యమం తీవ్ర రూపం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజ్జరాజు, నంగునూరు మండల అధ్యక్షులు గోవిందారం రవి, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులు బండి శ్రీకాంత్, సిద్దిపేట పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేష్, అరవింద్ రెడ్డి, పెరిక మధు, చెట్లపల్లి భానుచందర్, కర్రోల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య దేశాభివృద్ధికి దోహదం

- దేశంలో మహిళలకు రక్షణ కరువు
- ప్రతీ మహిళ ఆయుధంలా తయారవ్వాలి
- ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించవచ్చు
- సద్గురు మధుసూధన సాయి సేవలు అభినందనీయం
- సినీ నటుడు సుమన్



నవతెలంగాణ-కొండపాక

క్రమశిక్షణ సంస్కృతి విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తే అది దేశ అభివృద్ధికి దోహదం అవుతుందని సినీ నటుడు సుమన్ అన్నారు. కొండపాక శివారులోని సత్యసాయి ప్రశాంతి నికేతనం కళాశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తల్లితండ్రి లేని పిల్లలకు, నిరుపేద కుటుంబాల పిల్లలకు విద్యా, వైద్యం , పోషకాహారం అందిస్తున్న సద్గురు మధుసూదనాసాయి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నాడు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి సంస్కృతి సంప్రదాయాలు, విద్యతోపాటు కళలు, సంగీతం తదితర అంశాలను అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. సద్గురు మధుసూదన సాయి అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని వాటికి అండగా నిలవాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. ఎంతోమంది ఔదార్యం కలవారు ఉంటారని ఈ ప్రాంతంలో గాని ఎక్కడైనా కానీ అలాంటివారు ఇలాంటి సంస్థలకు సహకరించి పేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో మహిళలకు రక్షణ కరువైందని చిన్నపిల్లల నుంచి మహిళల వరకు జరుగుతున్న ఎన్నో అఘాయిత్యాలను చూస్తున్నామని అన్నారు . విద్యార్థులు, ప్రతి మహిళ మార్షల్ ఆర్ట్స్ లాంటి వాటిలో శిక్షణ పొంది ఒక ఆయుధంగా ఆత్మస్థైర్యంతో నిలబడేలా శిక్షణ పొందాలన్నారు. కుల మత వర్గ భేదాలు లేకుండా సత్యసాయి సంస్థలు సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు.సమాజానికి సేవ చేయాలనే తలంపు ప్రతి ఒక్కరిలో రావాలని , అవకాశాలను వినియోగించుకుంటూ తద్వారా సనాతన ధర్మం కోసం కృషి చేయాలని, భగవంతుడు ఎక్కడో లేడని, మనిషి రూపంలోనే ఉన్నారన్నారు. ఎమ్మెస్సీ మేథమాటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన దివ్య భారతిని సుమన్ చేతులమీదుగా శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పూర్ణిమ, కార్యదర్శి శంకర్, విద్యార్థినులు మాట్లాడారు. విద్యార్థులు చేసిన భక్తి గీతాలు నృత్యాలు అలరించాయి. అనంతరం ముఖ్య అతిథి సుమన్‌ను కళాశాల చైర్ పర్సన్ పూర్ణిమ శంకర్ , కార్యదర్శి శంకర్ చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ సునయన, డిప్యూటీ చైర్ పర్సన్‌లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది, ఇంటన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లన్న హుండీ లెక్కింపు

- మల్లన్న హుండీ ఆదాయం రూ. 1,05 కోట్లు
- 60 రోజుల్లో 1,05 కోట్లు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ఈవో బాలాజీ శర్మ ఆధ్వర్యంలో హుండీల లోని కానుకలను లెక్కించారు. 60 రోజులలో మొత్తం రూ. 1,05,25,903 నగదు, 110 గ్రాముల బంగారు మిశ్రమం, 7 కిలోల 600 గ్రాముల వెండి మిశ్ర మం, 16 విదేశీ కరెన్సీ నోట్లు, 11 క్వింటాళ్ల బియ్యం సమ కూరినట్టు ఆలయ అధికారులు వెల్లడించారు. పరిశీల కులుగా మెదక్ జిల్లా సహకార ఆంజనేయ స్వామి దేవస్థా నం ఈవో సారా శ్రీనివాస్ రాగసేవా సమితి మహిళలు కానుకలను లెక్కించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈఓ, బుద్ది శ్రీనివాస్, గంగా శ్రీనివాస్, ఎస్ఐరాజు గౌడ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

కానుకగా వచ్చిన గొలుసు చెత్తకుప్పలో



మల్లన్న ఆలయంలో హుండీ లను లెక్కిస్తుండగా బంగారు గొలుసు వచ్చింది. దానిని ఆలయ అధికారులు కూర్చున్న టేబుల్ పై ఉంచారు. భోజన విరామ సమయంలో అధికా రులు భోజనానికి వెళ్లి వచ్చేసరికి గొలుసు మాయమైంది. అంతలోనే ఈవో బాలాజీ పోలీసులకు సమాచా రం ఇవ్వడంతో మాయమైన బంగారు గొలుసు పక్కనే ఉన్న చెత్తలో కనిపించింది. ఈ అఘాయిత్యానికి ఎవరు పాల్పడి ఉంటారనే అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో ఓ ఆలయ అధికారి పాత్ర ఉంటుందని ఆలయ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి
- గడ్డి మందు పిచికారీ చేసిన చైర్మన్

నవతెలంగాణ-తొగుట



వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాన్గల్ సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని గుడికందుల గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గడ్డి మందు పిచికారి చేయడంతో పాటు గ్రామంలోని డ్రైనేజీల పై బ్లీచింగ్ పౌడర్‌ను ఆయన చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో నిధుల కొరత వేధిస్తోందని పంచాయతీ కార్యదర్శులు మానవత దృక్పథంతో పనిచేయాలని కోరారు. గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అధికారులు, వైద్య సిబ్బందితో ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ తగిన సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడకుండా అధికారులు, వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దానిపై దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింత బైరా రెడ్డి, ఉప్పరి సతీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

ముత్యంరెడ్డికి గ్రామస్తుల ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి



వాణిజ్య పన్నుల శాఖలో ఉత్తమ సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన నారెడ్డి ముత్యంరెడ్డిని మంగళవారం గూడెం గ్రామస్తులు శాలువ కప్పి ఆత్మీయ సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
బుధవారం | 17 జులై 2024 | www.navatelangana.com

శ్రీ నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.12,00,032



నవతెలంగాణ-మనూర్

బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండీలను స్థానిక పోలీస్ అధికారులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప, అధికారుల నేతృత్వంలో మంగళవారం లెక్కించారు. ఈ సదర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప మాట్లాడుతూ.. హుండీ ఆదాయం రూ.12,00,032 లక్షలు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, నాగేష్ స్వామి, ఆలయ సంబంధించిన రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దొరికిన పర్సును అప్పజెప్పి..



నవతెలంగాణ-జహీరాబాద్

బస్సులో ప్రయాణిస్తుండగా దొరికిన పర్సును బస్సు డ్రైవర్‌కు అప్పజెప్పి అంగన్వాడీ సూపర్‌వైజర్ నీరజ గ్రేస్ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. జహీరాబాద్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.నీరజ గ్రేస్ జహీరాబాద్ నుంచి బస్సులో హైదారాబాద్‌కు వెళ్తుండగా.. ఒక పర్స్ దొరికింది. అందులో రెండు తులాల గొలుసు, రెండు ఉంగరాలు, ఒక తులం ముక్కుపుడక ఉన్నాయి. అయితే ఆమెకు దొరికిన పర్స్‌ను వెంటనే బస్సు డ్రైవర్‌కు అప్పజెప్పారు. ఆ బస్సు డ్రైవర్ మియాపూర్ డిపోలో మేనేజర్‌కు అందజేశారు. ఆ పర్స్‌లో ఉన్న ఆధార్ కార్డు, ఐడి కార్డు కూడా ద్వారా బాధిత వ్యక్తి వ్యక్తి ఫోన్ చేసి పిలిపించి డిపో మేనేజర్ సమక్షంలో సుజాత శంకర్పల్లి అంగన్వాడి టీచర్‌కు వాటిని అప్పజెప్పారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సిబ్బందితో సూపర్‌వైజర్ మరియు డ్రైవర్‌ను సన్మానించారు.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మునిసిపల్ పరిధిలోని 17వ వార్డులో మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఇండ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, బొల్లారం బీఆర్ఎస్ అధ్యక్షుడు వి. హనుమంత్‌రెడ్డి, మున్సిపల్ వైద్య సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

హైదరాబాద్ నుంచి నాందేడ్‌కు అక్రమంగా తరలిస్తున్న 550 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మండల కేంద్రం 161 జాతీయ రహదారి వద్ద పోలీసులు మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుంచారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్‌కు రెండు లారీలు వెళ్తుండగా.. ఆపి తనిఖీ చేయగా ఎటువంటి పత్రాలు లేని రేషన్ బియ్యాన్ని గుర్తించారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డిటీ మహేష్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి నారాయణఖేడ్ సివిల్ సప్లై గోదాముకు తరలించామన్నారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినా.. అమ్మిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

పేకాట స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి.. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.16,210 పట్టుబడినట్టు ఎస్ఐ రామునాయుడు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-జిన్నారం

సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ నాగలక్ష్మి సూచించారు. జిన్నారం నూతన ఎస్సైగా ఇటీవలే నాగలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలియని క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేయొద్దని సూచించారు.

పంచాయతీ కార్యదర్శులకు బదిలీల పర్వం

నవతెలంగాణ-న్యాల్‌కల్

సాధారణ బదిలీల్లో భాగంగా నాలుగేండ్లు విధులు నిర్వహించిన పంచాయతీ సెక్రెటరీలను ప్రభుత్వం బదిలీ చేస్తున్నట్టు సమాచారం. దాంతో మండలంలోని హుసేల్లి, గణేష్‌పూర్, న్యామతబాద్, కల్‌బేమల్, హద్నూర్, రుక్మాపూర్, రత్నాపూర్, మరియంపూర్, కాకిజన్వాడ, ఖలీల్‌పూర్, మిర్జాపూర్(ఎన్), చినిగేపల్లి పంచాయతీ సెక్రెటరీలు బదిలీ కానున్నారు.

పరిష్కారం చూపని ప్రజావాణి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డు ప్రశాంత్‌నగర్ కాలనీ సివిల్ సప్లై గోదాం పక్కనగల మోరీల్లో చెత్తను తీయకపోవడంతో మురుగు నీరు మొత్తం రోడ్లపైకి వస్తున్నదని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకుపోయినా పరిష్కారం కాకపోవడంతో జూన్ 24న, జులై 8న జరిగిన ప్రజావాణిల్లో అధికారులు దృష్టికి తీసుకుపోయామని.. అయినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. మురికి నీటితో దోమలు ప్రబలి ఆసుపత్రి పాలు కావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో జిల్లా కేంద్రంలోని సమస్యలు పరిష్కారం కాకుంటే మారుమూల ప్రజల సమస్యలు ఏం పరిష్కారమవుతాయని ప్రశ్నిస్తున్నారు. ప్రజల్లో నమ్మకం పోకుండా ఇచ్చిన ప్రతీ ఫిర్యాదును పరిష్కరించే విధంగా చూడాలని బస్తీ వాసుల కోరుతున్నారు.

చిన్నచిల్మెడలో 'అమ్మ మాట.. అంగన్వాడీ బాట'



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని చిన్న చిల్మెడ గ్రామ పంచాయతీలో 'అమ్మమాట-అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని స్థానిక ఐసీడీఎస్ సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండేండ్లు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ నగర్ నుంచి డంప్ యార్డ్‌ను తరలించాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గాంధీనగర్ నుంచి డంప్‌యార్డ్‌ను వేరే చోటికి తరలించి ఒకటో వార్డు ప్రజలను అనారోగ్యాల నుంచి కాపాడాలని కౌన్సిలర్ చంద్రయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ డంపింగ్‌యార్డు నుంచి వచ్చే దుర్వాసనతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. పలుమార్లు అనారోగ్యాల బారిన పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈగలు, దోమలు వల్ల మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వెంటాడుతున్నాయన్నారు. కాబట్టి వెంటనే డంపింగ్ యార్డ్‌ని తొలగించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. లేని యెడల గాంధీనగర్ ప్రజలంతా కలిసి డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనలను స్పీకర్ గడ్డం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్టు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. అనంతరం పలు సమస్యలను స్పీకర్‌కు విన్నవించామన్నారు. అందులో నియోజవర్గనికి చెందిన అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారాక్ చెక్కులు అందించడంలో ఏడు నెలలుగా జాప్యం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే గత ప్రభుత్వం మంజూరు చేసిన 900 పైగా చెక్కుల గడువు తేదీల సైతం ముగిశాయని..ఇదే విషయాన్ని కలెక్టర్, ఆర్డీవోలకు పలుమార్లు చెప్పినా.. స్పందన రాలేదన్నారు. మీరైనా జోక్యం చేసుకుని లబ్దిదారులకు మేలు జరిగేలా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా చేప ట్టాలని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు గత ప్రభుత్వంలో మంజూరైన వివిధ రకాల నిధులను దారి మళ్లిస్తున్నారని.. ఈ విషయమై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు హరీశ్ రావు, సునీత లక్ష్మారెడ్డి, చింతాప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయ అవగాహనా సదస్సులు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం మంగళవారం స్థానిక శ్రీ తేజ జూనియర్ కాలేజీ, తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు ర్యాగింగ్, జువెనైల్ జస్టిస్, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదేవిదంగా వారి బాగోగులను కూడా చూడాలని.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గృహహింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ సహాయం కోసం సంగారెడ్డిలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాల యాన్ని సంప్రదించాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో జడ్జి, గురుకుల బాలికల పాఠశాల పరిసరాలు పిల్లల వసతి గృహం, వంట గది బాత్‌రూమ్స్, టాయిలెట్స్ ఏవిధంగా ఉన్నాయో పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉండాలని కోరారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లలను మంచిగా చదివించాలని సూచించారు. ఈ సదస్సులో శ్రీ తేజ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జీ.వో నెంబర్ 10ని రద్దు చేయాలి

- అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-జోగిపేట, జహీరాబాద్

అంగన్వాడీ ఉద్యోగులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని.. జీ.వో నెంబర్ 10ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం రోజున జోగిపేటలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రారంభించారు. అలాగే జహీరాబాద్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం క్యాంపు కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. ఆయా సందర్భాల్లో సాయిలు, మహిపాల్ మాట్లాడుతూ.. అంగన్వాడి ఉద్యోగులు అనేక రకాల పనులు చేస్తూ ప్రభుత్వానికి సేవ చేస్తున్న నేటికీ కనీస వేతనం సౌకర్యాలకు నోచుకోలేని పరిస్థితి ఉందన్నారు. గతంలో 24 రోజులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్‌కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్.. ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే అంగన్వాడీలు నష్టపోయేలా తీసుకువచ్చిన జీ.వో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేటలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, అంగన్వాడి నాయకురాళ్ళు పార్వతమ్మ, సైదాబీ, అనుసూర్య, జయమ్మ, పుదిలి, పద్మ, పార్వతి, ఆబేదాబి, దుర్గమ్మ ఆ జహీరాబాద్‌లో అంగన్వాడి యూనియన్(సీఐటీయూ) నాయకులు నాగమణి, విజయలక్ష్మి, గౌరమ్మ అమృత, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆషాడ మాసం మొదటి మంగళవారం సందర్భంగా సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణుక ఎల్లమ్మ (ఎఫ్ఆర్ఎస్), నల్ల పోచమ్మ అమ్మవార్లకు సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. ముందుగా మంజీరానగర్‌లోని నాయీ బ్రాహ్మణ సేవ సంఘం కార్యాలయం నుంచి కరెంట్ ఆఫీస్, ఐబి అతిథి గృహం మీదుగా కొత్త బస్టాండ్, అస్తబల్ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు డప్పు చప్పులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కెమిస్ట్ భవన్‌లో సమావేశం నిర్వహించి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవ సంఘం గౌరవ అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం, అధ్యక్షులు మనిక్ ప్రభు, యువత నాయకులు శ్రీశైలం, రాములు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ అమ్మవార్లను వేడుకున్నట్టు చెప్పారు. నాయీ బ్రాహ్మణ కులస్తులు వృత్తిపై జీవిం చేవారు ఎక్కువగా ఉంటారని కాబట్టి వారికి వృత్తిలో ఇంకా బలం చేకూర్చేటట్టు చూడాలని ఆ అమ్మవారికి కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయ కులు ఆంజనేయులు, చరణ్, సాయినాథ్, ప్రసాద్, హన్మంత్, అనిల్, శేఖర్, చేర్యాల ఆంజనేయులు, దత్తాత్రేయ, లక్ష్మయ్య, సత్యం, అజయ్య,శ్రీధర్,మురారి తదితరులు పాల్గొన్నారు.

కనుకదుర్గ చిట్‌ఫండ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మనూర్

చిట్‌ఫండ్ పేరుతో డబ్బులు కట్టించుకుని.. కార్యాలయాలు మూసి పరారైన కనుకదుర్గ చిట్‌ఫండ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్, సంగారెడ్డి పట్టణాల్లో కనుకదుర్గ చిట్‌ఫండ్ పేరుతో కార్యాలయాలు ఏర్పాటు చేసి.. చిట్టీ ఏజెంట్లు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కొందరినీ అందులో సభ్యులుగా చేర్పించారన్నారు. చేరిన వారి వద్ద నుంచి నెలనెలా వాయిదాల ప్రకారం డబ్బులు చెల్లించుకునే వారన్నారు. అందులో కొందరు చిట్టీలు సైతం ఎత్తుకున్నారన్నారు. అంతా బానే ఉందనుకునే లోపే.. సదరు కనుకదుర్గ చిట్‌ఫండ్ నిర్వాహకులు చెప్పాపెట్టకుండా కార్యాలయాలు మూసి పరారయ్యారన్నారు. దాంతో ఏం చేయాలో తెలియక తాము ఆందోళనకు గురయ్యామన్నారు. ఈ క్రమంలో చిట్టీ ఎత్తుకున్న వాళ్లకు కనకదుర్గ హెడ్ ఆఫీస్ అంటూ ఫోన్లు వచ్చాయన్నారు. ఎత్తుకున్న చిట్టీకి సంబంధించి డబ్బులు చెల్లించాలని వాళ్లకు తరచూ ఫోన్లు రావడంతో.. మిగిలిన సభ్యులకు ఈ విషయం తెలిసిందన్నారు. ఈ విషయమై. వరంగల్-హన్మకొండలోని కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. పెగా చిట్టీ లేపిన సభ్యుల నుంచి నెలకు 100కు 18చొప్పున వసూలు చేస్తున్నామని.. చిట్టీ లేపని వారికి వాళ్ళు కట్టిన డబ్బుల నుంచి కట్ చేసి ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదేంటని అడిగితే ఫోన్‌లోనే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి.. తమకు న్యాయం చేయాలని కోరారు.

'రైతునేస్తం' ట్రయల్ రన్



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమ ట్రయల్ రన్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ విస్తరణ అధికారులు శ్రీనివాస్, వేదవతి, మౌనిక, సవిత, స్వాతి, ఆత్మ బి.టీ.యం చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు.. రైతులకు చేదోడు వాదోడుగా ఈ కార్యక్రమం ఉపయో గపడుతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చిస్తారన్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్లైన్లో తమ పంటలకు సంబంధించి సలహాలు, సూచనలు అందుకోవటం జరుగుతుంద న్నారు. ప్రతీ మంగళవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఓడిఎఫ్ అధికారులతో ఎంపీ సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కంది

మండలంలోని ఎద్దుమైలారం గ్రామ శివారులో గల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఓడిఎఫ్) అధికారులతో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్మికులు వారి దృష్టికి తెచ్చిన సమస్యలు వర్క్‌లోడ్, విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలు, కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి ఇచ్చే ఉద్యోగ విషయంలో సమీక్ష జరిగింది. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ. ఓడిఎఫ్‌లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్‌సింగ్‌ను, అదేవిధంగా ఓడిఎఫ్ సీఎండిని ఢిల్లీలో 15 రోజుల్లో కలిసి ఓడిఎఫ్ కార్మికుల సమస్యలను వివరిస్తానన్నారు. ఈ సమావేశంలో చీఫ్ జనరల్ మేనేజర్ శివశంకర్ ప్రసాద్, జనరల్ మేనేజర్ హెచ్ఆర్ విజయ్ దత్, బీజేపీ నాయకులు కొండాపురం జగన్, మండలాధ్యక్షులు నల్ల నరసింహారెడ్డి, బీఎంఎస్ నాయకులు బాల్ నరసయ్య, ఈశ్వరయ్య, జితేందర్ గౌడ్, గోపాల్‌సెట్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు ఎంపీని సన్మానించి వినతి పత్రాలు అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, నాయకులు డోకూరి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాబు, అతీక్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టి కృషితో ఇటు పార్టీని అటు పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్దామని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సఖి, చైల్డ్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సఖి, చైల్డ్ లైన్ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ అన్నారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి వంద రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇస్నాపూర్ 3, పాశమైలారం 2 అంగన్వాడి కేంద్రాలలో మరియు బీరంగుడ లోని శక్తి సదన్‌లో మహిళలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా 'అమ్మ మాట, అంగన్‌వాడి బాట' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అందిస్తున్న ప్రతి పథకాలను ఉపయోగించు కోవాలన్నారు. సఖి మరియు చైల్డ్‌లైన్‌కి సంబంధించిన సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడ ుతూ.. మహిళలు, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, హక్కులను గురించి అదేవిధంగా సఖి కేంద్రం సేవలను గురించి, 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఉపయోగాలను గురించి శక్తిసదన్ సేవలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్ సల్మా, శక్తి సదన్ ఇన్చార్జి సుజాత, అంగన్‌వాడి టీచర్లు, జీఎస్ విశాల, సఖి కేసు వర్కర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై కారు, ఆటో ఢీ



ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-చౌటకూర్

జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ ఆటోను వెనకాల నుంచి కారు ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు.. కారులోని ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో గల అకోలా-నాందేడ్ జాతీయ రహదారి 161 నేషనల్ హైవేపై మంగళవారం జరిగింది. పుల్కల్ ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మిన్పూర్ తాండాకు చెందిన ఓ దంపతులు సంగారెడ్డిలో కూరగాయలు తీసుకొని ఆటోలో సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో శివంపేట గ్రామ శివారులోని బీరు పరిశ్రమ సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఆటోను వెనుకాల నుండి కారు ఢీకొట్టింది. ఆటో బోల్తా పడడంతో.. ఆటోలోని ఉన్న దంపతులకు తీవ్రగాయాలు అయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న ఒకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బాధితులకు అండగా సోనూసూద్ చారిటీ సభ్యులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కుటుంబానికి సోనూసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచి ఆదుకున్నారు. సిద్దిపేట జిల్లా వల్లంపట్ల గ్రామానికి చెందిన మస్త్యాల రవి (35), అతని భార్యకు ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న యువజన నాయకుడు, సోనూసూద్ చారిటీ సభ్యులు వి.ప్రవీణ్ రెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వ్యక్తులను గుర్తుపట్టలేని రవి భార్య త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరుకున్నారు. పేద కుటుంబాల కష్టాల్లో చారిటీ సభ్యులు అండగా ఉంటారన్నారు. కాగా కష్టకాలంలో తోడుగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యుడు ప్రవీణ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నెంబర్ ప్లేట్‌లేని ఆటోలో వచ్చి చోరీకి పాల్పడిన ఇద్దరి అరెస్టు

నవతెలంగాణ-మునిపల్లి

నెంబర్ ప్లేట్ లేని ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు.. ఓ ప్రయాణికుడిని ఎక్కించుకుని మార్గమధ్యంలో అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్, నగదును లాక్కొని.. అనంతరం ఆటోలో నుంచి కిందికి తోసివేశారు. ఈ ఘటన మండలంలోని కంకల్‌లో ఆదివారం రాత్రి జరగ్గా.. నిందితులను మంగళవారం రోజున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు కంకోల్ సర్వీస్ రోడ్డుపై ఆటోలో ఒక వ్యక్తిని రాత్రిపూట ఎక్కించుకొని మార్గమధ్యంలో అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ నగదు లాక్కొని ఆటోలో నుంచి కిందకి తోసివేసి పారిపోయారు. ఈ ఘటన సీసీ కెమెరాలో రికార్డ్ కాగా.. ఆ మేరకు దర్యాప్తు జరిపి నిందితులను మంగళవారం రోజున అదుపులోకి తీసుకున్నారు. వారిపై ఇదివరకే పలు పోలీస్ స్టేషన్లో 24 కేసులు ఉన్నాయని ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్టు చెప్పారు. కాగా మండలంలోని ఆటో డ్రైవర్లు.. 'మై ఆటో ఇస్ సేఫ్' అనే స్టిక్కర్‌ను తప్పకుండా ఆటోకు వేయించుకోవాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఆటోకు సంబంధించిన ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, ఫోటోలు తీసుకుని వచ్చి రికార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అలా చేయించుకోకుండా ఆటోలు రోడ్లపై నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ప్రారంభమైన శ్రీ రుక్మిణి పాండురంగస్వామి జాతర



నవతెలంగాణ-చౌటకూర్

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని వెంకటకిష్టాపూర్(దేవుని అంగడిపేట) గ్రామంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 21వరకు ఆరు రోజులపాటు ఘనంగా జరగనున్నాయి. ఈ జాతరలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ టీ రామకృష్ణారెడ్డి

నవ తెలంగాణ- నర్సాపూర్



నర్సాపూర్ లెన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు లైన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ టి రామకృష్ణారెడ్డి, పీడీటీ లయన్ నరసింహారెడ్డి, జిల్లా పీఆర్ఓ ఐఎం రాఘవేంద్రరావులు తెలిపారు. ఈ కమిటీని 2024-25 ఏడాది గాను లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ బందు నర్సాపూర్ శాఖ అధ్యక్షుడిగా మంద జైపాల్, కార్యదర్శిగా కొండ శ్రీకాంత్, కోశాధికారిగా సోమని మాణిక్యం గౌడ్‌లను ఎన్నుకోన్నామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ లైన్స క్లబ్ ద్వారా నర్సాపూర్ మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

ముస్లింలకు మొహర్రం శుభాకాంక్షలు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్



ముస్లింలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మ్మొహర్రం పండుగ శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకతని అన్నారు. మానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతని కలెక్టర్ పేర్కొన్నారు.

పెట్టుబడి సాయం ఉత్తదేనా?

- ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సహాయం అందచేయాలి
- కాలయపనకే అభిప్రాయ సేకరణ
- బీఆర్ఎస్ కార్యదర్శి నాయికొటి భాస్కర్

నవతెలంగాణ -టేక్మాల్



వర్షంకాలం ప్రారంభమై ఇన్ని రోజులైన పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారని,పెట్టుబడి సాయం ఉత్తదేనా ? అని భారసా జిల్లా యువత కార్యదర్శ నాయికోటి భాస్కర్ అన్నారు.ప్రభుత్వం కాలయాపన కోసం రైతుల అభిప్రాయ సేకరణ అంటుంది.రైతులకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల ప్రకారం ఎకరాకు రూ. 10వేలు గత ప్రభుత్వం రైతుబంధు ఇస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద వెంటనే ఎకరాకు రూ. 15వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై భూమిని చదును చేసి విత్తనాల ఎరువుల కోసం, రైతులు పెట్టుబడి సాయం కోసం, ఎదురుచూస్తున్నారు .అలాగే కౌలు రైతులకు కూడా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామి ప్రకారం వారిని గుర్తించి, వారికి కూడా సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

సీఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ అందజేత

- ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పంజా సత్తయ్య పదిరోజుల క్రితం తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోగా సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా బాధితుడి ఫోన్‌ను వెతికి మంగళవారం బాధితుడి మొబైల్ ఫోన్‌ను స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు ఎవరైనా తమ మొబైల్‌ను పోగొట్టుకున్నట్లయితే సీఈఐఆర్ అనే వెబ్ సైట్‌లో అప్లై చేసుకోవాలి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వెల్దుర్తి



ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని మండల పరిధి బస్వాపూర్ పరిసరాల్లో స్వయంభుగా వెలసిన, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం దయానంద మాధవానంద సరస్వతి పూజార్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలం మొదలై 40 రోజులు గడుస్తున్న సరైన వర్షాలు కురవక ప్రజలంతా అల్లాడుతున్న క్రమంలో వర్షాలు కురవాలని పాడిపంటలు పండాలని రైతులు సుఖసంతోషాలతో ఇంటిల్లి పాదులు ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తలారి మల్లేష్ తెలిపారు. శివలింగానికి రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలు వేద పండితుల మధ్య ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఘనంగా పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలతో తులతూగాలని కోరుకుంటున్నామన్నారు.

కోతలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ నార్సింగి పట్టణ ప్రధాన కార్యదర్శి భూపాల్

నవతెలంగాణ - నార్సింగి




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి కరెంటు కష్టాలు మొదలయ్యాయని మండిపడుతూ, కోతలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని బీఆర్ఎస్ పార్టీ నార్సింగి పట్టణ ప్రధాన కార్యదర్శి భూపాల్ అన్నారు. మండల కేంద్రంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి దాదాపు ఎనిమిది నెలలు కావస్తున్నా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేక పోతుందని ఆరోపించారు. ప్రతి రోజూ ఏదొక సమస్యను సాకుగా చూపి అనధికారికంగా 4 నుంచి 8 గంటల వరకు కరెంటు కోతలు విధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆశించిన విధంగా వర్షాలు కురవకపోవడంతో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతులు బోరు నీటి పైనే ఆధార పడి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యిందని అన్నారు. వర్షా కాలం మొదలయ్యి నెల గడుస్తున్నా వర్షాభావ పరిస్థితుల్లో దృష్ట్యా ప్రభుత్వం, సంభందిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతులకు నాణ్యమైన నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెండు వందల యూనిట్లు కరెంటు ఫ్రీ అని చెప్పి సరఫరా చేయలేక పోతున్నారని, చిన్న, సన్నకారు రైతులు నాణ్యమైన విద్యుత్ లభ్యం కాక పోవడంతో బోరు మోటార్లు కాలిపోయి ఆర్థికంగా నష్ట పోతున్నారని వాపోయారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ రైతులకు, వ్యాపార వర్గాలకు, సామాన్య ప్రజలకు విద్యుత్ సమస్యలు ఎదురుకాలేదని గుర్తు చేశారు. అవసరమైతే ఫ్రీ కరెంటు నిలిపివేసి అయినా అన్ని వర్గాల వారికి నాణ్యమైన, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఈ సందర్భంగా భూపతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రుణమాఫీ పై ఆంక్షలు విధించటం సరికాదు

- శివ్వంపేట తాజా మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త

నవతెలంగాణ - నర్సాపూర్



ప్రభుత్వం రైతు రుణమాఫీకి రేషన్ కార్డుకు లింక్ పెట్టడం, రుణమాఫీ పై ఇలాంటి ఆంక్షలు విధించటం సరికాదని శివ్వంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై ఆంక్షలు విధించటం సరికాదని వెంటనే రుణమాఫీ పై ఆంక్షలు ఎత్తివేయాలని అన్నారు.రెండు లక్షల రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మార్గదర్శకాల పేరుతో రైతులను మోసం చేస్తుందని రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ప్రమాణికం కాదని ఇటీవల పేర్కొన్న ముఖ్యమంత్రి మాట మార్చారని విమర్శించారు.రేషన్ కార్డు లేకుండా వ్యవసాయ రుణం పొందిన వారు అర్హులు కారని ప్రశ్నించారు. ప్రభుత్వం రేషన్ కార్డు నిబంధనలు పెట్టి చాలామందికి రుణమాఫీ ఎగొట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు అయిన కొత్త రేషన్ కార్డు ఇవ్వక పోవడమే కాక ప్రభుత్వం రుణమాఫీ రేషన్ కార్డు లింక్ చేయడంతో చాలామంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి రైతులు తప్పకుండా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అన్ని వెంటనే అమలు చేయాలన్నారు.

లక్షా 50 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

- ఎంపీడీవో విజ్ఞేశ్వర్

నవతెలంగాణ- వెల్దుర్తి



మాసాయిపేట మండలంలోని నర్సరీ నీ మంగళవారం ఎంపీడీవో విగ్నేశ్వర్ ఏపీవో రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో మొత్తం 30 నర్సరీలు ఉన్నాయని అన్నారు. ఈ నర్సరీలో 2లక్షల 50 వేల మొక్కలు ఉత్పత్తి అవుతున్నాయని వారు తెలిపారు. మాసాయిపేట ఒక నర్సరీ లోనే 90వేలు మొక్కలు ఉన్నాయని చెప్పారు. వెల్దుర్తి మండలానికి ఈ వన మహోత్సవంలో 1 లక్ష 50 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్న మన్నారు. మండల కేంద్రంలో గ్రామపంచా యతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బోయి నీ రాములు తో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నర్సరీలో మొత్తం 16 వేల మొక్కలు ఉన్నాయని అన్నారు. కానుగా, గోరింటాకు, గులాబీ, మల్లె, నిమ్మ, తదితర రకాల మొక్కలు పంపిణీ చేశామన్నారు. పంచాయతి కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

- ప్రశాంతంగా ఉత్సవాలు ముగిసేలా చూడాలి
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలిఘనాపూర్



మొహర్రం పండుగ చేసుకొనే భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలిగించవద్దని, ప్రశాంతంగా ఉత్సవాలు ముగిసేలా చూడాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా జిల్లా పోలీసులు ఇప్పటికే మొహర్రం నిర్వాహకులు, కమిటీలతో శాంతి, మతసామరస్యం కోసం సమావేశాలను నిర్వహించామని, మొహర్రం నిర్వాహకులు, కమిటీలు కచ్చితంగా పోలీస్ సూచనలను ఆదేశాలను పాటించాలని తెలిపారు. మొహర్రం ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. వేడుకలు ప్రశాంత వాతారణంలో ముగిసేందుకు సిబ్బంది కృషి చేయాలని ఇందుకు మొహర్రం నిర్వాహకులు, కమిటీ సభ్యులు కూడా సహకరించాలన్నారు. సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఎవరికి కేటాయించిన స్థానాలలో వారే విధులను నిర్వర్తించాలని, ఉన్నతాధికారుల సూచనలు పాటించాలన్నారు. బందోబస్తు సమయంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సెక్టార్ వైజ్‌గా తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులను నిర్వర్తించాలన్నారు. పీర్ల ఊరేగింపు సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఊరేగింపు జరుగుతున్న సందర్భంలో ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి ఒక్కరిపై దృష్టి సారించాలన్నారు. ముందుగా నిర్ణయించిన సమయ షెడ్యూల్‌ను ప్రకారం మొహర్రం ఉత్సవాలను నిర్వహించాలని, ఊరేగింపు ముందుగా నిర్ణయించిన రోడ్ మ్యాప్‌కు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు, కార్యకలాపాలు ఖచ్చితంగా నిషేధమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని, పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారి సమాచారాన్ని పోలీస్ వారి ఐటీ సెల్ నెం. 8712657960 తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అన్నింటికంటే మించి ఊరేగింపును బయటకు తీసుకురావడానికి పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.

చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలి

- మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్









నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట -అంగన్వాడి బాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మూడు ఏండ్ల నుంచి ఆరు ఏండ్లు నిండిన చిన్నారులను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో మంచి బోధన చేస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబల్ల రామచందర్, సంఘసాని సురేష్, యాదగిరి, నాయకులు పంబల్ల బిక్షపతి, ఆంజనేయులు గౌడ్, ఎద్దు మల్లేష్ యాదవ్, అంగన్వాడి సూపర్వైజర్ సరళ కుమారి, అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలోని అంగన్వాడీ 3వ, 4వ సెంటర్‌లలో నిర్వహించారు, అంగన్వాడీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ర్యాలీలో పాల్గొన్నారు. 'అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, ఫర్జాన పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించండి, వారి భవిష్యత్తుకు పునాది వేయండని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంచి పోషక ఆహార పదార్థాలు ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు.పోషక కిట్లను కూడా ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేద్రానికి వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లను అంగన్వాడీ టీచర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్ నారాయణగుప్తా, ఉమా సత్యలింగం, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం ఎన్నో రకాలుగా వసతులు కల్పిస్తూ, పౌష్టికాహారం అందజేస్తూ బాల్య దశలోనే అక్షర జ్ఞానానికి తొలిమెట్టుగా నిలుస్తున్న అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల పాలిట అమ్మ ఒడిలాంటివని అందుకు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని శివ్వంపేట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య అన్నారు. మండలంలోని దొంతి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం గర్భిణీలకు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట - అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ వసుమతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులు సూచించారు. బాలామృతం, గుడ్లు, పాలు, బలవర్ధక ఆహారం అందిస్తారన్నారు.ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఆట పాటలతో చిన్నారులకు విద్యాభోదన అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి అంగన్వాడీ టీచర్లు షాహిమున్నిసా బేగం, ఎం. జ్యోతి, డి. హేమలత, మగ్దుంపూర్ అంగన్వాడీ టీచర్ అనురాధ, ఆశవర్కర్లు మాధవి, శ్యామల, సునంద, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అందరికి వర్తింపజేయాలి

- మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట

పంట రుణాల మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాలను సవరించి రూ.2లక్షల వరకు రుణమున్న రైతులందరికి వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 31లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. అందుకే రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు. రిషెడ్యూల్‌కు సైతం ఈ పథకాన్ని వర్తింపచేయాలని రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షలాది మంది ప్రజలు ధరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రుణమాఫీ నుంచి మినహాయించినటువంటి పెదలు, బడుగు బలహీన వర్గాలు ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాక పోవడంతో అసలుకు మించి వడ్డీలు పెరిగాయని, అందుకే చాలా మంది రైతలకు రుణం దాదాపుగా రూ.2లక్షలకు పైనే ఉన్నదన్నారు. తక్షణమే అందరు రైతులకు రూ.2లక్షల రుణాన్ని మాఫీ చేసే విధంగా సవరణలు చేపట్టవలసిందిగా, ఈ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నాట్లు తెలిపారు.

మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ పట్టణ పరిధిలోని టోల్ ప్లాజా దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్‌లో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి నిర్వహించి, విద్యార్థులకు, ఉపాధ్యాయులను వేరువేరుగా సమావేశ పరిచి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా యువత, వారి తల్లి తండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. యువత డ్రగ్స్‌ను మనకు మనముగా నిలువరించడం ఎలాగో తగిన సూచనలు, మెలుకవలను చెప్పారు. యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, వారి కెరీర్‌పై దృష్టి పెట్టాల్సిందని సూచించారు. అలాగే పిల్లలకి కెరీర్ గైడెన్స్‌పై కూడా అవగాహన కల్పించారు. గత 6 నెలల క్రితం మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సందర్శన వీఎస్‌టీ, ఐటీసీ వంటి కంపెనీల సీయస్ఆర్ నిధుల సహాయంతో పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులను, తద్వారా విద్యార్థుల్లో వ్యక్తమైన సంతోషకర వాతావరణాన్ని ఆర్డీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మురళి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆకుపచ్చ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మండలంలోని అవస్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఆకుపచ్చ రంగు దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ కాంతి మొక్క దృగ్గోచర పటంలో నీలము, పసుపుపచ్చ మధ్యలో ఉండే రంగే ఆకుపచ్చ రంగుని ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి అన్నారు. 495-574 మీటర్ల తరంగదైర్ఘ్యం కల కాంతి కిరణాలచే ఆకుపచ్చ రంగు వెలబడుతుంది. చిత్రకళలో వర్ణ ముద్రణలో ఈ ఆకుపచ్చ రంగును పసుపు నీలం లేక పసుపు పచ్చ సయాన్ రంగులను కలపడం ద్వారా ఆకుపచ్చ రంగును సృష్టిస్తారని తెలిపారు. టెలివిజన్ కంప్యూటర్ తెరలలో ఉపయోగించే ఆర్‌జీబీ వర్ణ అనుక్రమణలో ఇది ఎరుపు నీలం రంగులతో పాటు ఆకుపచ్చ రంగు ఒక ప్రాథమిక వర్ణంగా గుర్తిసారు. ప్రకృతిలో ఆకుపచ్చ రంగు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. ఆకుపచ్చ రంగుతో మానవాళి హృదయాలు పులకించిపోయేలా కనువింపు చేస్తాయని, ఉపాధ్యాయ, విద్యార్థుల బృందము ఆకుపచ్చ రంగు దినోత్సవంను ఘనంగా చేసుకోన్నారు. ఆకుపచ్చ రంగు యొక్క ప్రాముఖ్యత, దాని వలన కలిగే లాభాలు, మానవాళికి మేలు జరిగేలా ప్రకృతిలో ముడిపడి ఉన్నదన్నారు. ఆకుపచ్చ రంగు హృదయ చక్రాన్ని సూచిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి అన్నారు. ఆకుపచ్చ రంగుకు తేజోచక్రం ఉన్న వారిలో విజ్ఞాన ఆసక్తి ఎక్కువగా ఉంటుందని, అభివృద్ధిని సాధిస్తారని, ఆరోగ్యపరంగా ఆకుపచ్చ రంగు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. పచ్చదనంతో ప్రకృతి పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రాజిరెడ్డి, ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- డాక్టర్ రవి కుమార్

నవతెలంగాణ-నార్సింగి



సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్షా కాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై రవికుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగే అవకాశాలు ఉన్నందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, మొట్ట మొదటగా ఇంటి పరిసరాలలో వాన నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో, పరిసర ప్రాంతాలలో పాత టైర్లు, కట్టెలు, నీరు నిలువ ఉండే వాటిని తొలగించాలని, లేకపోతే వాటి మీద దోమలు గుడ్లు పెడతాయని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చీకున్ గున్యా లాంటి వ్యాధులకు కారణమయ్యే దోమల పునరుత్పత్తి జరిగి రోగాలు ప్రబలు తాయని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు పరిసరాలలో నీటి నిలువను నివారించాలని అన్నారు. మనకు త్రాగే నీరు సరఫరా చేసే పైపులు ఎక్కడైనా లీకేజులు ఉంటే వర్షం నీటి వల్ల కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని, తద్వారా ఇన్ఫెక్షన్లు సోకి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందన్నారు. అందరూ తప్పనిసరిగా కాచి వడబోసిన నీటినే తాగాలని, మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, వేడి వేడి ఆహారం తీసుకోవాలని, నిలువ ఉంచిన లేదా బయటి ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదని సూచించారు. ఈ కాలంలో దోమలు ఎక్కువగా ఉంటాయని సాధ్యమైతే దోమ తెరలను వాడాలని లేక దోమలను నివారించడం కోసం దోమల అగర్బత్తులను వాడాలని కోరారు. గత నెల నుంచి మండలంలో మాన్సూన్ హెల్త్ కాంపులను నిర్వహిస్తున్నామని, ఏ గ్రామంలోనైనా ఎక్కువ మందికి వ్యాధులు సోకితే తమ దృష్టికి తేవాలని, ఆ గ్రామాలలో ప్రత్యేక క్యాంపులను నిర్వహించి చికిత్సను అందజేస్తామని అన్నారు. చికిత్స కన్నా నివారణనే ఉత్తమం అని ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



నవతెలంగాణ-నర్సాపూర్

వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లతో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుంటాయని ఈ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి వచ్చిన రోగులకు చికిత్సలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వంటి తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ఆసుపత్రికి వస్తుంటారని తెలిపారు, రోగులకు మెరుగైన చికిత్సను అందించాలన్నారు. ప్రసవాల కోసం వచ్చే మహిళలకు, ఇతర కారణాలు వచ్చే రోగులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ ఆసుపత్రిలో మందుల కొరత లేదన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పావని, ఆర్ఎంఓ డాక్టర్ రాజేష్, డాక్టర్ వంశీ, వీణ,మీర్జా తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలన

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద వేస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ సందర్శించి పరిశీలించారు. సీసీ రోడ్డు పనులు నాణ్యతగా వేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, సబ్ ఇంజనీర్ భూపాల్, వార్డు ఆఫీసర్ పరశురాం రెడ్డి, కాలనీవాసులు నాగరాజ్, దుర్గేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

పండ్ల తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ - నార్సింగి: ఉపాధి హామి పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకం పై ఆసక్తి ఉన్న వారు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జి ఎంపీడీఓ రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఒక గ్రామ పంచాయతీకి గాను రెండు ఎకరాల పండ్ల తోటల పెంపకం చేయాలని లక్ష్యంగా నిర్ధరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జామ, మామిడి, సపోటా, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, బులగా వంటి పండ్ల తోటలను పెంచుకోవడానికి వీలుంటుందని వివరించారు. జాబ్ కార్డు కలిగిన సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. హార్టీ కల్చర్‌లో భాగంగా గుంతలు తీయడానికి, ఎరువుల కొరకు 25, మొక్కల సంరక్షణ కోసం రూ.10 చెల్లిస్తారని, డ్రిప్ పరికరాలు సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ పై ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగి అర్హులైన వారు తమ జాబ్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, అకౌంట్ పుస్తకం జీరాక్స్ పత్రాలతో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారుని భూమిని సందర్శించి, అంచనా వేసి జిల్లా అధికారులకు పంపింస్తామన్నారు. ఆసక్తి కలిగి అర్హత కలిగిన వారు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



16వ వార్డులో స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-తూప్రాన్



16వ వార్డులో స్పెషల్ డ్రైవ్‌లో తూప్రాన్ పురపులపాలక సంఘం 16వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మామిడ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వర్షాకాలం సమయంలో వార్డులో ఈగలు, దోమలు రాకుండా, దుర్గంధం ఏర్పడకుండా స్పెషల్ సానిటేషన్ చేశారు. వార్డులో ప్రతి గల్లీ తిరుగుతూ వార్డు ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా వార్డులో ఉన్న చెత్తాచెదారం వేయకుండా ఉండాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో, 16వ వార్డు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజుద్దీన్, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, బానపురం రాజు, జమాల్పూర్ లక్ష్మీబాయినర్సోజీ, చింత రవిందర్ రెడ్డి, వార్డు ముఖ్య నాయకులు నర్సింహులు నాగులు, నరేందర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎం. స్వరూప

నవతెలంగాణ -నంగునూరు



ప్రయివేట్ పాఠశాలలకు చిన్న పిల్లలను పంపకుండా అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎం. స్వరూప సూచించారు.మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మమాట - అంగన్వాడి బడి బాట ర్యాలీ నిర్వహించారు. ప్లే కార్డ్ పట్టుకొని నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల్లో తిరుగారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ స్వరూప మాట్లాడుతూ ఇక నుంచి ప్రీ ప్రైమరీ స్కూలుగా అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తోట పద్మ, గాజర్ల ఇందిరా, సుద్దాల లక్ష్మి, దేవులపల్లి లక్ష్మి, బడె విమలా, ఆశా కార్యకర్తలు, ఆయాలు, తల్లిదండ్రులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-సిద్దిపేట



18 వ వార్డులో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ మమతా రెడ్డి వార్డులో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి అంజి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్డగట్ల శేఖర్, లైన్స్ క్లబ్ నిర్వాహకులు డాక్టర్ జోజిలు మాట్లాడుతూ ఈ ఉచిత శిబిరం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. వైద్యులు ప్రజల కంటిని పరిశీలించి అవసరమైన వారికి చికిత్సలు చేసి, మందులు ఇచ్చినట్లు తెలిపారు. కొంతమందికి అత్యవసర చికిత్స ఉన్నందున వారిని హాస్పిటల్‌కు రమ్మని, అక్కడ చికిత్సలు నిర్వహిస్తామని డాక్టర్ సూచించినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యురాలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, లైన్స్ క్లబ్ సభ్యులు లగి శెట్టి నరసింహులు, వీరబత్తిని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ పట్ల హర్షం

నవతెలంగాణ-గజ్వేల్



రైతుల అందరికీ రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్జా జమీర్ బేగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీకి సిద్ధం చేసిందని విధివిధానాలను ప్రకటించారన్నారు. రేషన్ కార్డు ప్రకారం రైతుకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. 6 గ్యారంటీలు దశల వారికి అమలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో వచ్చే ఎన్నికల్లో అన్ని కౌన్సిల్ స్థానాలను గెలిపొందుతామన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండలంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అందజేశామని జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం గ్రామానికి చెందిన బత్తుల రాజు కొద్ది రోజుల క్రితం తన రెడ్‌మీ కంపెనీకి చెందిన సెల్ ఫోను ధర్మారం గ్రామంలో పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవపూర్ పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది రమేష్ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. దానితో పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌కి పిలిపించి సెల్ ఫోన్‌ను అందించారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్, ఇతర వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.అందించిన వారిలో సిబ్బంది జనార్దన్, రమేష్, తదితరులు ఉన్నారు

సమీర్ ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ షాహినా సమీర్ జన్మదిన సందర్భంగా మున్సిపాల్ చైర్మెన్ ఛాంబర్ లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మెన్ రాజమౌళి మాట్లాడుతూ కౌన్సిలర్ షాహిన సమీర్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మీ, బాలమని, శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, చందు, రహీముద్దీన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు తదితరులు పాల్గొని సమీర్ కు ఘనంగా సన్మానించి మొక్కలు అందించారు.

ప్రిన్సిపల్‌గా అదనపు బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఎడ్యుకేషనల్ హబ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి రావు పదవి బాధ్యతలు చేపట్టారు. మంగళవారం కాలేజీలో ఆయన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల బాలుర విద్యా సముదాయంలో గత నెల ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపల్‌గా పదవీ విరమణ పొందరన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తున్నట్లు ఉన్నత విద్యా శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు.విద్యార్థులకు విద్య బోధించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ప్రిన్సిపల్ గణపతి రావుకి స్వాగతం పలికారు. ఆయన కళాశాల సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కెప్టెన్ భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నేత సమీర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు షాహిన సమీర్ జన్మదిన సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్, పట్టణ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, నాయకులు నక్క రేగొండ, నాగరాజు గౌడ్, గాడి పల్లి అనుఫ్, నరసింహారెడ్డి, సురేష్, మల్లేశం, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

అవాలతో విష్ణు భగవాన్ అద్భుత చిత్రం

నవతెలంగాణ-గజ్వేల్



తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని విష్ణు భగవాన్ అద్భుత చిత్రాన్ని అవాలను ఉపయోగించి 3రోజులు శ్రమించి అద్భుతంగా రూపొందించి మంగళవారం రామకోటి కార్యాలయంలో రామరాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు జరుపుకునే పండుగలలో తొలి ఏకాదశి పండుగ ఒకటన్నారు. తొలి ఏకాదశి రోజున భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష చేస్తారన్నారు. విష్ణు భగవాన్ చిత్రాన్ని భక్తులు తిలకించి అద్భుతంగా ఉందని రామకోటి రామరాజును అభినందించారు. రామకోటి వ్రాయని వారు ఎవరన్నా ఉంటే తొలి ఏకాదశి నుంచి ప్రారంభించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బొడ్డు బాలమల్లు అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట పాములపర్తి కరుణాకర్, మ్యాకల శ్రీనివాస్, బొడ్డు స్వామి, ఎల్లం మధు, సంతోష్, మహేష్ రమేష్, బొమ్మ యాదగిరి, వెంకటేష్ , తదితరులున్నారు.

కొనసాగుతున్న పీర్ల ఉత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల పరిధిలోని వివిధమైన గ్రామాల్లో పీర్ల పండుగ వేడుకలు మంగళవారం కూడా కొనసాగాయి.హిందూ, ముస్లింలు కలిసి చేసుకునే పీర్ల పండుగ అత్యంత ప్రాధాన్యత ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు. మండలంలోని నంగునూరు, హుస్సేన్ నగర్, సిద్దన్నపేట, గట్లమల్యాల, నర్మెట, ఖాత, రాంపూర్, మగ్దుంపూర్, పాలమాకుల తదితర గ్రామాల్లో వేడుకలు జరుపుకున్నారు. పీరీలకు దట్టీలు కట్టి, కుడుక, ఊదు సమర్పించారు. మట్కీలు తీసి పీరీలు ప్రతిష్టించిన చోట అల్వాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ నిర్వాహకులు పండుగకు ముస్తాబు చేశారు.

చెరువులు కుంటలు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ డిమాండ్

నవతెలంగాణ-మద్దూరు

తపాస్‌పల్లి, వెల్దండ రిజర్వాయర్‌ను గోదావరి నీటితో నింపి కాలువల ద్వారా చెరువులు,కుంటలు, నింపాలని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున దూలిమిట్ట తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గోదావరి నీటితో తపాస్ పల్లి రిజర్వాయర్, వెల్దండ రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్దండ, తపాస్‌పల్లి రిజర్వాయర్‌లను నింపితే దూల్మిట్ట మండలంలోని రైతులకు సాగు నీటి సౌకర్యం ఉందని తెలిపారు. వందల ఎకరాల్లో వరి నార్లు పోసుకున్న రైతులకు వర్షాలు లేక ఆందోళన చెందుతున్నారని రిజర్వాయర్ నీటితో కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకునే అవకాశం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వెంటనే గోదావరి నీటితో రిజర్వాయర్‌ను నింపి చెరువుల్లోకి నీటిని వదలాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చొప్పరి ప్రసాద్ ప్రభాకర్, మహేష్, కిష్టయ్య, కనకయ్య, రాజేందర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు



ప్రతీ రైతు కుటుంబానికి రుణమాఫీ వర్తింపజేయాలి

- రేషన్ కార్డులు ఇవ్వక పది సంవత్సరాలు అవుతుంది
- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ -గజ్వేల్

రేషన్ కార్డు ప్రమాణికంగా కాకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ. 2 లక్షల రుణమాఫీని వర్తింపచేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు ఉంటేనే రూ. 2 లక్షల రుణమాఫీకి అర్హులని సోమవారం పంట రుణమాఫీ పథకం 2024 మార్గదర్శకాలను విడుదలచేసిన వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తెలిపారని ఆయన గుర్తు చేశారు.ఇందులో ముఖ్యంగా 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు ఈ కాల వ్యవధిలో తిసుకున్న రుణాలు మాత్రమే మాఫీకి అర్హులుగా రెషన్ కార్డు లేనివారు, ప్రభుత్వ ఉద్యోగులు,ఎక్కువ మెత్తంలో ఆదాయపు పన్ను చెల్లించే వారికి ఈ పథకం వర్థించదని మార్గదర్శకాలలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.సిద్దిపేట్ జిల్లా 2,91,587 రేషన్ కార్డులు మాత్రమే ఉన్నయన్నారని.జిల్లాలో కొత్తరేషన్ కార్డులు రాక దాదాపు 7,8 సంవత్సరాలు కావొస్తుంది అన్నారు..ఈ మధ్య కాలంలో కుటుంబం నుంచి సపరేటైన కుటుంబాలు, కొత్తగా భూమి కొనుగోలు చేసిన కుటుంబాలు దాదాపు సగానికి పైగా ఉంటాయి. కాబట్టి రేషన్ కార్డు ప్రమాణికంగా మాఫీ పక్రియ కొనసాగితే రైతులు చాలా వరకు నష్టపొయే అస్కారముందన్నారు.వెంటనే ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ వర్థించే విధంగా మార్గదర్శకాలలో పొందుపర్చలన్నారు.పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేస్తే మరికొంతమంది రైతులు నష్టపొయే ప్రమాదముంది. గనుక రైతులకు ఉపయోగపడే విధంగా రుణాలను మాఫీ చేసి వారికి అండగా నిలువాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామయ్య, చంద్రయ్య, నారయణ, శ్రీ హరి పాల్గొన్నారు.

త్వరలోనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్కీ డ్రాలో వచ్చిన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే అందిస్తామని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మీ దుర్గ ప్రసాద్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, బొగ్గుల చందు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గజ్వేల్ ఆర్డీఓను కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సర్వే చేయాలని కోరినట్టు వారు గుర్తు చేశారు. అదేవిధంగా మల్లన్న సాగర్ కాలనీ పరిధిలో ఉన్న మాజీ సర్పంచులకు, ఆయా గ్రామాల బాధ్యుల దృష్టి కూడా తీసుకుపోయినట్టు వారు తెలిపారు. ఇంటింటి సర్వే రెవెన్యూ అధికారులు చేస్తున్నారని సర్వే పూర్తయిన తర్వాత లక్కీ డ్రాలో పేర్లు వచ్చినవారికి ఇండ్లు కేటాయిస్తామని వారు పేర్కొన్నారు. నిరుపేదలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు చెప్పారు. గత ప్రభుత్వంలో ఆడిటోరియంలో కలెక్టర్ చేతుల మీదుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించిన పేదలకు లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేసామని ఆయన గుర్తు చేశారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు రావలసిన బెనిఫిట్స్ పూర్తి కాగానే, అలాగే వచ్చిన వారు ఖాళీ చేయించాలని రెవెన్యూ అధికారులకు కోరినట్లు వారు చెప్పారు. దీనిపై త్వరలోనే క్లారిటీ వస్తుందని వారు చెప్పారు. సుమారు 11 వందల మందికి డ్రా పద్ధతిలో చీటీలు వెళ్లినట్లు వారు చెప్పారు. వారందరికీ క్రమం తప్పకుండా ఇల్లు వస్తాయని వారు పేర్కొన్నారు.

ఏమమ్మా.. చెత్త వేరు చేసి ఇస్తున్నారా

- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



నవతెలంగాణ-సిద్దిపేట

తడి, పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారా లేదా అని ఏడవ వార్డులో ప్రజలను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అడిగి తెలుసుకున్నారు. మంగళవారం 7వ వార్డులోని మంగళ్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో అసంపూర్తిగా ఉన్న టైల్స్ పని పూర్తి చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వార్డులో గల పలు సమస్యలను వినతి పత్రం ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో యూజీడీ కనెక్షన్ కొంతమేరకు పూర్తి అవలేదని, పనులు ప్రారంభించి ప్రతి ఇంటికి కనెక్షన్ ఇప్పించాలని కోరారు. కాలనీలో ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాలు ఉన్నందున పాములు, కీటకాలు వస్తున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పిచ్చి మొక్కలు, చీదు పెరిగిన ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు. పద్మశాలినగర్ లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం జరిపించాలని కోరారు. వార్డులో శిథిలావస్థకు చేరిన గృహాలకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు. నీరు నిల్వ ద్వారా దోమల వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాల బుచ్చిరెడ్డి, అధికారులు మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పం.. మడమ తిప్పం

- రైతులకు రుణమాఫీ గొప్ప నిర్ణయం
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ఎంత బడ్జెట్ అయినా మాట తప్పం మడమ తింపమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించి విధివిధానాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ప్రమాణాకిక తీసుకొని చేయడం గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేయలేదన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేశారని, తిరిగి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే మళ్లీ రైతులకు రుణమాఫీ చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. 8 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల దేశంలోనే మంచి గుర్తింపు పొందిందని చెప్పారు. కేసీఆర్ హయంలో పది ఏండ్లు ఇచ్చిన హామీలు ఏది ఒక్కరు కూడా అమలు కాలేదని ఒకరి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని, త్వరలోనే ఉద్యోగ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్టు తెలిపారు. ఈ విషయం ప్రతిపక్ష నాయకులు కేటీఆర్, హరీష్ రావులకు మింగుడు పడడం లేదని అన్నారు.నిరుద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామన్న గత ప్రభుత్వం ఒకరికైనా ఉద్యోగం ఇచ్చిందా అని ప్రశ్నించారు. రాష్ట్రం కోసం అమరుల కుటుంబాల్లో ఒకరికైన ఉద్యోగం ఇచ్చారా ఎమ్మెల్యే, ఎంపీ పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం పని చేయాలని సోనియా గాంధీ సూచించిన విధంగా ఇందిరమ్మ రాజ్యాన్ని ముందుకు తీసుకుపోతున్నారన్నారు. 6 గ్యారంటీలు అమలు అవుతున్నాయని బస్సు ప్రయాణానికి అపూర్వస్పందన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, నాయకులు నక్క రాములు గౌడ్, సురేష్, గాడిపల్లి అనుఫ్, శ్రీనివాస్, మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కే మానవాళికి మనుగడ

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

మొక్కే మానవాళికి మనుగడగా నిలుస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం అనే కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలుష్య నివారణకు వనం ఎంతో అవసరమని మొక్క ద్వారానే వనం పెరుగుతుందని చెప్పారు. ప్రతి ఇంటిలో ఐదు మొక్కలను నాటుకోవాలని వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం నుంచి ప్రతి ఇంటింటికి తిరుగుతూ మొక్కలు అందిస్తామని వాటిని ఇంటి యజమానులు చంటి పిల్లల కాపాడి పెద్దగా చేసుకోవాలన్నారు. దీంతో ఇంటికి కాలుష్య నివారణ గాలి తదితర ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే వనం ఎంతో ఉపయోగపడుతుందని అది మొక్కనుంచే వృద్ధి అయితుందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో ప్రతిరోజు కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో వార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ప్రతి మహిళ ఇంటిలో మొక్కల పరిరక్షణకు పెంపకానికి కొంత సమయం కేటాయించాలని అప్పుడే ఆ ఇల్లు ఆకుపచ్చగా ఉంటుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, రహీం, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, గోపాల్ రెడ్డి, చందు, చందన రవీందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- పదో వార్డ్ కౌన్సిలర్ ఎం.డి రహీం



నవతెలంగాణ -గజ్వేల్

వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని, సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని పదో వార్డులో మురికివాడలో డెమోఫసు మందును పిచికారి చేశామని కౌన్సిల్ సభ్యులు ఎండి.రహీం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం అవగాహన ఉండాలన్నారు. సరస్వతి శిశు మందిర్ నుంచి రామాలయం గుడి వరకు బీసీ కాలనీ నుంచి ఢిల్లీ వాళ్ళ హెూటల్ వరకు డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై, దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వాలే చేయలేవని ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకునే బాధ్యత ఉండాలన్నారు..కార్యక్రమంలో దేవసాని వాసుదేవ్, డి. నాగరాజు హెల్త్ అసిస్టెంట్స్, రమేష్ ఫీల్డ్ వర్కర్ జుబేదా బేగం, మంజుల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ అభివృద్ధి

- పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సురేష్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ లో నర్సారెడ్డి ఇంటిలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా గజ్వేల్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి నర్సారెడ్డి తీసుకపోతున్నారని వెంటనే సమస్యలు పరిష్కారం దశలవారీగా జరుగుతుందని వారు చెప్పారు. పేదల సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రుణమాఫీతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ఎంతోమంది రైతులకు రుణమాఫీ మేలు జరుగుతుందన్నారు. కేసీఆర్ మాదిరిగా హామీలు ఇచ్చి తప్పించుకోవడం కాదన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు కనిపించడం లేదని వారు విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలని వారు పేర్కొన్నారు. నర్సారెడ్డి ప్రజల మధ్యన ఉంటున్నారని వారు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాడి పల్లి భాస్కర్, బిక్షపతి, గౌడుపల్లి శ్రీనివాస్, అజ్గర్, రమేష్ గౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయాలి

- సీపీఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ నియోజకవర్గ సీపీఐ పార్టీ జనరల్ బాడీ సమావేశం ఈనెల 18న ప్రజ్ఞా గార్డెన్ నిర్వహిస్తామని సీపీఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించేందుకు జాతీయ కమిటీ దిశా నిర్దేశం చేసిందన్నారు.ఈ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకుడు ప్రకాశం, సిద్దిపేట జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి మంద పవన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, హాజరవుతారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం సీపీఐ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజాం,పోచయ్య పాల్గొన్నారు.

ఇంద్ర కిలాద్రిని దర్శించుకున్న గజ్వేల్ బీజేపీ నేతలు



నవతెలంగాణ గజ్వేల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామాతను మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావుతో కలిసి గజ్వేల్ నేతలు దుర్గామాతను దర్శించుకున్నారు. బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గౌడ్ పాదయాత్ర విజయవాడలో ఇంద్రకీలాంద్రి వరకు చేరుకోగా వారితో కలసి బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి మంగళవారం ఉదయం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, రాములు, సాయి రెడ్డి రామ్ రెడ్డి, ఐలయ్య యాదవ్, మన్నె శ్రీనివాస్, అనుముల సంపత్ రెడ్డి, సదానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో త్రిరాత్రోత్సవాలు





నవతెలంగాణ-మర్కుక్: 93వ ఆశాడీ త్రిరాత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమై మూడు రోజులపాటు అంగ రంగ వైభవంగా జరగనున్నాయి. మంగళవారం ఉదయం పుణ్యాహవాచనం, సంకల్పంతో మొదలయ్యే భక్తోత్సవంలో భాగంగా అఖండ నామ సంకీర్తన వందలాది మంది భక్తులు పాల్గొనగా మూడు రోజులు నిరంతరాయంగా కొనసాగు తాయి. శ్రీ రుక్మిణి పాండురంగ స్వామికి పురుష సూక్తం పారాయ నాలతో గోక్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో ఆశ్రమ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణ శర్మ, అప్పాల విఠల శర్మ, అప్పాల రసరాజ శర్మ, మాధవ శర్మ, రాధపతి శర్మ, శివకుమార్ శర్మ, బావానంద శర్మ, శ్రీధర్ శర్మ కార్తీక్ శర్మ,శశి పంతులు, భక్తులు తదితరులున్నారు.

పాండురంగ ఆశ్రమలో జరగబోయే ఏకాదశి పండుగ సందర్భంగా జరిగే జాతర ఏర్పాట్లను పరిశీలించిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, నిర్వాహకులతో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చిం చారు. జాతరకు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని బోధరువాగు తండాలో విద్యుత్ షాక్ తగిలి గుగులోతు రూప్ సింగ్ అనే రైతు పాడి గేదే మంగళవారం మృత్యువాత చెందింది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడం వైర్లు కిందికి ఉండడంతో ఈ ప్రమాదం జరిగిందని రైతు తెలియజేశారు. ఆ గేదెపై ఆధారపడి జీవించే రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అంటున్నాడు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన దేవిరవి(44)అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం మర్కుక్ మాజీ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో గంగాపూర్,యూసుఫ్ ఖాన్ పల్లి మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్,ఉపసర్పంచ్ జగదీశ్వర్ సింగ్, రఘువీర్ సింగ్, జగనాథ్ సింగ్, శ్రీరాం ప్రభాకర్, బాల్ రాజ్, రాంసింగ్, తదితరులున్నారు.

వైశ్య భవన్ కోశాధికారి ఎన్నిక ఏకగ్రీవం



నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 21న వైశ్య భవన్‌కు జరగనున్న ఎన్నికల సందర్భంగా, మంగళవారం నామినేషన్లకు చివరి రోజు కోశాధికారిగా కేవలం ఒక గంప కృష్ణమూర్తి నామినేషన్లు వేయగా, ఇతరులు ఎవరు నామినేషన్లు వెయ్యకపోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మిగతా పోస్టులకు 21న ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గంప కృష్ణమూర్తిని పలువురు అభినందించి, స్వీట్లు పంచుకున్నారు.

తాండాలో శీతల భవాని పండుగ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కపూర్ నాయక్ తండ, దేవా నాయక్ తండ, దుదియా నాయక్ తండ, తుక్కి తండా, పూసల్ తండాలలో గిరిజనుల ఆరాధ్య దైవం శీతల భవాని పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాడ మాసంలో ఈ వేడుకను నిర్వహిస్తామని అన్నారు. పాడి పంటలు, పశు సంపద పెరగాలని కోరుకుంటారు. అంతేకాకుండా తండావాసులు అంతా ఆరోగ్యంగా ఉండి, అడవి తల్లి చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గిరిజనులు అంతా ఒక్క దగ్గర వుండి ఆటలు, పాటలతో ఆనందంగా గడుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బానోతు సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోతు భాస్కర్ నాయక్, అజ్మీర లక్ష్మణ్ నాయక్, మాలోతు విటల్ నాయక్, మాలోతు హటియ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా శీతల పండగ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం బోధరువాగు తండాలో గిరిజనుల సాంప్రదాయ శీతల భవాని పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని, పశు సంపద పెరగాలని, తండాలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గుగులోతు రాజు నాయక్, గుగులోత్ ఈర్య నాయక్, లక్ష్మణ్ నాయక్, దేవ సింగ్ నాయక్, ఇక నాయక్, రమేష్ నాయక్, కుమార్ నాయక్, శ్రీకాంత్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా వన మహోత్సవం



నవతెలంగాణ-ములుగు

కొండా లక్ష్మణ తెలంగాణ రాష్ట్ర ఉద్యానా విశ్వవిద్యాలయం సిద్దిపేట జిల్లా ములుగు మండలం కోట్యాల గ్రామం నందు ఉన్న పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ సైన్స్ ఇన్స్ట్రక్షనల్ ఫామ్‌లో విశ్వవిద్యాలయ ఉప కులాపతి డాక్టర్ బి నీరజ ప్రభాకర్, ఆధ్వర్యంలో వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ఆంధ్ర ప్రదేశ్ విశ్వవిద్యాలయ మాజీ ఉప కులపతి డాక్టర్ ఎస్‌డి శికామణి , విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి బోధన క్షేత్రం సరిహద్దుల్లో కొబ్బరి మొక్కలు, సరుగుడు(కేజురిన) మొక్కలు 800 నాటనారు. ఈ కార్యక్రమంలో రిజీస్టర్ డాక్టర్ ఏ భగవాన్, డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఏ కిరణ్ కుమార్ పాల్గొన్నారు

త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



నవతెలంగాణ-నార్సింగి

ఇస్లామిక్ కాలమానిని ప్రకారం వచ్చే మొదటి నెల మొహర్రం నెల. ఇస్లాం మతంలో ఈ నెలకు ప్రత్యేకత ఉంది. దాదాపు పద్నాలుగు వందల ఏండ్ల క్రితం ప్రవక్త ముహమ్మద్ మనవళ్ళు ఇమామ్ హస్సన్, ఇమామ్ హుస్సేన్‌లకు ఇస్లాం మత వ్యతిరేకులు, ఇస్లాం మతం బోధనలు నేర్పాలని పిలిచి వారిని వారి పరివారులను, 72 మంది సహచరులను మోసపూరితంగా షహీద్(వీర మరణం) చేసిన విషాద ఘటన యొక్క గుర్తుగా మొహర్రం మాసంలో ఈ పండగ నిర్వహిస్తారు.మత బోధనకు పిలిచి కర్బలా మైదానంలో చుట్టుముట్టి, చిన్న పెద్ద అనే తేడా లేకుండా తిండికి, నీటికి దూరం చేసి యుద్ధానికి దిగారు. ఎలాంటి యుద్ధ సామగ్రి, తిండి, నీరు లేకుండా శత్రువులతో దాదాపు పది రోజులు పోరాడి, చివరకు షహీద్ అయ్యారు. శత్రువులు షహీద్ అయిన వారి, ముఖ్యంగా ముహమ్మద్ ప్రవక్త మనవళ్ల, వారి చిన్న చిన్న పిల్లల తలలను మొండెం నుంచి వేరు చేసి బరిసెల పై కర్బలా వీధులలో ఊరేగించారు. ఆ దుర్ఘటనకు గుర్తుగా ఇప్పటికీ మొహర్రం నెలలో వీర మరణం పొందిన వారి పేర్ల పై పీరీలను పెట్టి ఊరేగిస్తారు. వారి ఆకలికి గుర్తు చేసుకుని అన్న దానాలు, దాహాన్ని గుర్తుగా ప్రత్యేకమైన షర్బత్ తయారు చేసి అందరికీ పంచుతారు. మరి కొంత మంది రెండు రోజులు ఉపవాసాలు ఉంటారు. పీర్ల మసీదు ముందు ఒక గొయ్యిలో మంటలతో "అలావ" చేసి, దాని చుట్టూ అలావా ఆడతారు. పీరీలను ఊరేగిస్తు, ఊరి చెరువుల వద్దకు వెళ్లి పీరీలపై నీటిని చల్లి వాటిని చల్లబరుస్తారు. ఈ మొహర్రంకి ఒక ప్రత్యేకత ఉంది, మతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు కలిసి ఈ పండుగను, ఊరేగింపును నిర్వహిస్తారు. పీరీల వద్ద సంతానం లేనివారు, కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్నా సమస్యలు, కోరికలు తీరాలని మొక్కులు మొక్కుకుంటారు. మొక్కులు, కోరికలు తీరిన వారు మరుసటి ఏటా మొక్కులు తీర్చుకుంటారు. సంతానం కలిగిన వారు వెండి ఊయలలను, వడి బియ్యాన్ని, కొబ్బరి దట్టీలను, ఇలా ఏమీ మొక్కు కుంటారో సమర్పించుకుంటారు. హిందువులు, ముస్లింలు కలిసి చేసే ఈ పండగ భారత దేశం యొక్క మత సామరస్యానికి ప్రతీకగా కనబడుతుంది. హిందువులు, ముస్లింలు చేతులు కలిపి ఆడే ఆలావా, మతాలకు అతీతంగా పీరులను ఎత్తుకుని ఊరేగించడం ఈ మొత్తం పండగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.



మేము మా పూర్వీకుల నాటి నుంచి ఇక్కడ బడే నాల్సబ్, అలి అబ్బాస్, హస్సేని అలంలను కూరోచబెడతాము. హిందూ, ముస్లిం అందరూ ఐక్యమత్య ంగా కలిసి మెలిసి ఈ పండుగను నిర్వహి స్తామం. మత సామరస్యానికి, పర మత సహనానికి మొహర్రం నిదర్శనం.

-ఎండి సాథఖ్, నాల్సాబ్ పీరిల నిర్వాహకుడు, రహ్మనియా గల్లి.



గత 20 ఏళ్లుగా నేను బీ ఫాతిమా పీరీలను పెడతాను. మతాలకు అతీతంగా చాలా మంది, దూరం నుంచి భక్తులు ప్రతి ఏటా ఇక్కడికి వస్తారు. పిల్లలు కలగని వారు, ఆర్థిక ఇబ్బందులూ ఉన్నవారు బీ ఫాతిమాకి మొక్కులు కోరుకుంటారు. చాలా మందికి సంతాన ప్రాప్తి జరిగింది. ఇబ్బందులు తొలగిపోయాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏటా కూడా భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇంత మహిమ గల పీరీలను కూర్చోబెట్టడానికి సరైన సౌకర్యం లేక తాత్కాలికంగా గుడిసె వేయాలసి వస్తుంది. గతంలో పక్కా షెడ్ నిర్మాణం కొరకు రాజకీయ నాయకులకు ప్రజలకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసినా ఎవ్వరూ సహకారం అందివ్వడం లేదు. దాతలు, నాయకులు, భక్తులు షెడ్ నిర్మాణం కొరకు సహకరించాలని మనవి చేస్తున్నాను

.-ఎం.డీ. ముర్తుజా ఖాద్రి, బీ ఫాతిమా పీరిల నిర్వాహకుడు. నార్సింగి



మేము మా తాతల కాలం నుంచి ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హస్సన్, 12 ఇమామ్, మొదలగు పీరీలను పెడతాము. మత సామరస్యానికి ప్రతీకగా ఈ పండగను నిర్వహిస్తాం. హిందూ సోదరులు మాతో సమానంగా ఈ పండగలో పాలుపంచు కుంటారు. ఆ దేవుడు హిందూ, ముస్లింలకు సామరస్యంగా ఉంచాలని, అందరికీ సిరి సంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించి, చల్లగా చూడాలని నేను కోరుకుంటున్నా.

-ఎండీ బాఖర్, ఇమామ్ ల పీరిల నిర్వాహకుడు, దస్త బంద్ గల్లి, నార్సింగి.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల రమేష్ గౌడ్**

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నవతెలంగాణతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి రాగానే రుణమాఫీ విషయంలో రైతులకు షరతులు పెట్టడం భావ్యం కాదు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 2 లక్షలు ఒకేసారి మాఫీ



చేస్తామని చెప్పి రుణమాఫీ చేసే టైంకు రైతులకు షరతులు విధించి విధిపాలు చేయడమే తప్ప మరొకటి కాదు. రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఏ షరతులు లేకుండా ఒకేసారి రుణమాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని హెచ్చరించారు . అదేవిధంగా ధరణి సమస్యల వల్ల 15 లక్షల మంది పైన పాస్ పుస్తకాలు రాలేదు. రేషన్ కార్డ్ ఉంటేనే రుణమాఫీ అనడం సరికాదు. 2 లక్షలకు పైన ఉంటే అదనపు మొత్తాన్ని రైతులు చెల్లించాకే రుణమాఫీ చేస్తామడం ఇది ముమ్మాటికి రైతులను మోసం చేయడమే అవుతుంది. పీఎం కిసాన్ డేటాకు జోడించడం వల్ల చాలామంది రైతుల రుణమాఫీ అర్హత కోల్పోతారు. రేషన్ కార్డులను బట్టి కుటుంబాన్ని నిర్ణయించడం వల్ల లక్షల మంది నష్టం జరుగుతుంది. రైతు రుణమాఫీ రేషన్ కార్డులు ప్రమాణికం చేయడం ద్వారా ప్రభుత్వం తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. రైతులకు సంబంధం లేని కండిషన్ పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చని కుటుంబాలలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుంది . లేనియెడల ఏ నిరసన కార్యక్రమానికైనా రైతుల ప్రక్షాన భారతీయ జనతా పార్టీ తరపున సిద్ధంగా ఉన్నామని అన్నారు .

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకం

- **జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

నవతెలంగాణ-రాయపోల్

బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా నూతన కమిటీని నియమించారని, దానిలో భాగంగానే రాయపోల్ మండలం బేగంపేట గ్రామానికి చెందిన తీగుల్ల స్వామిని బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం ముందుంటుందని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను రిజర్వేషన్ కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా వెంటనే బీసీ కుల గణన చేపట్టాలన్నారు. మొత్తం దేశ జనాభాలో 52 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ రిజర్వేషన్ మాత్రం 27శాతం పొందుతున్నామని జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంపొంది ంచాలన్నారు. బీసీల ఐక్యత కోసం కృషిచేసి రాజ్యాధికారమే దిశగా బీసీలను చైతన్యం చేయడానికి బీసీ సంక్షేమ సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తీగుళ్ల స్వామి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి



చైతన్యం కోసం తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకముతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పజెప్పినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో మంగళవారం వాహనాల తనిఖీలో నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 5 బైకులను, 7 ఆటోలను తూప్రాన్ ఎస్ఐ శివానంద సీజ్ చేశారు. మండల వ్యాప్తంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను రోడ్లపై తిప్పకూడదని, ఒకవేళ నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై వాహనాలు వచ్చినట్లయితే వాటిని గుర్తించి, ఆ వాహనాలపై కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఎస్ఐ శివానంద తెలిపారు. వాహనాల తనిఖీలో ఎస్ఐ శివానందతో పాటు కానిస్టేబుళ్లు ఉన్నారు.

